జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com

www.jatheeyavaartha.com

# జాతీయ వార్త

తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శనివారం | 25-1-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 228 పేజీలు: 4 వెల : రూ.7

# ఎప్పుడు వస్తారో.. ఎప్పుడు వెళ్తారో!

* సమయపాలన పాటించని సచివాలయ సిబ్బంది * ప్రజలకు అందుబాటులో ఉండని కొందరు కార్యదర్శులు * పత్రికల్లో కథనాలు వచ్చినా స్పందించని అధికారులు * ప్రభుత్వం మారిన తర్వాత కొరవడిన పర్యవేక్షణ * చర్యలు లేకపోవడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న కొందరు కార్యదర్శులు, సిబ్బంది







**సంతబొమ్మాళి, జనవరి 24 (వార్త):** ప్రజల వద్దకు పాలన కోసం గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ.. కొందరు సిబ్బంది తీరు వల్ల అభాసుపాలవుతోంది. నిబంధనల మేరకు సచివాలయ సిబ్బంది ఉదయం10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విధులు నిర్వహించాలి. కానీ జిల్లాలో చాలా వరకూ మండలాల్లో సచివాలయ సిబ్బంది ఈ నిబంధనను పాటించడం లేదు. పంచాయతీ కార్యదర్శులు కొందరైతే వారానికి మూడు రోజులు మాత్రమే వస్తున్నారు. అది కూడా ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెళ్తారో తెలియదు. గత ప్రభుత్వంలో అధికారులతో పాటు వైసీపీ నేతలు కూడా సచివాలయంపై ఓకన్నేసి ఉంచడం వల్ల సిబ్బంది భయమో.. భక్తో గాని సక్రమంగా కార్యాలయానికి ఠంఛనుగా వచ్చేవారు. కూటమి ప్రభుత్వం సచివాలయాలపై పెద్దగా దృష్టి సారించకపోవడడం వల్ల సిబ్బంది కార్యాలయం వైపు చూపు చూడడం లేదు. జిల్లాలో అధిక శాతం సర్పంచ్‌లు వైసీపీ మద్దతుదారులే కావడం వల్ల టీడీపీ శ్రేణులు కూడా పెద్దగా సచివాలయాలపై కన్నెత్తి చూడడం లేదు. దీంతో సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించడం లేదు.. అన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తోంది. మీడియా బృందం సంతబొమ్మాళి మండలంలోని బోరుబద్ర సచివాలయం-1, సచివాలయం-2, మలగాం, వడ్డితాండ్ర సచివాలయాలను శుక్రవారం ఉదయం పదకుండు గంటలకు సందర్శించారు. ఎప్పటిలాగే కార్యాలయాల్లో ఖాళీ కుర్చీలు, తాళాలు వేసిన గదులే కనిపించాయి. అక్కడ ఉన్న ఒకరిద్దరు సిబ్బందిని ఇదేంటని ప్రశ్నించగా ఫీల్డ్ విజిట్ అని ఒకసారి, ఉన్నతాధికారి రమ్మంటే వెళ్లారని, మంత్రి కార్యాలయానికి వెళ్లారని.. పొంతన లేని సమాధానాలు చెప్పారు. ఫీల్డ్ విజిట్‌కు వెళ్లే సిబ్బంది సంబంధిత రిజిష్టర్‌లో రాసిన దాఖలాలు లేవు. అక్కడున్న గ్రామస్థులను అడగ్గా.. సిబ్బంది ఎవరూ సక్రమంగా రావడం లేదని చెబుతు న్నారు. ప్రభుత్వం మారిన తర్వాత పర్యవేక్షణ కొరవడడంతో కొందరు సిబ్బంది ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించకపోవ డంపై సంతబొమ్మాళి ఎంపీడీవోను మీడియా ప్రతినిధులు వివరణ కోరేందుకు ఫోన్‌లో సంప్రదించగా ఆయన స్పందించలేదు.

## ఆర్డీవో ఆదేశాలు బేఖాతర్!

భావనపాడు సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించడం లేదని శుక్రవారం పలు పత్రికలలో కథనాలు ప్రచురితమయ్యాయి. దీంతో సచివాలయానికి వెళ్లి పరిశీలించాలని టెక్కలి ఆర్డీవో సంతబొమ్మాళి ఎంపీడీవోకు ఆదేశాలు జారీ చేసినట్టు తెలిసింది. అయితే సంబంధిత అధికారి ఆర్డీవో ఆదేశాలను పట్టించుకోకుండా కేవలం సిబ్బందితో ఫోన్‌లో మాట్లాడి హెచ్చరికలు చేసినట్టు సమాచారం.

**సచివాలయాల్లో లంచావతారులపై త్వరలో త్వరలో 'జాతీయ వార్త'లో కథనాలు**

## ఒక క్లిక్‌తో.. జిల్లా పోలీసు సమాచారం

* ప్రజలకు మరింత చేరువగా జిల్లా పోలీస్ సేవలు * ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి * శ్రీకాకుళం జిల్లా పోలీసు నూతన వెబ్‌సైట్ ఆవిష్కరణ

**శీకాకుళం క్రైం, జనవరి 24 (వార్త):** శ్రీకాకుళం జిల్లా పోలీసు నూతన వెబ్సైట్ https://srikakulampolice.ap.gov.in) ను శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఒక క్లిక్ తోనే జిల్లా పోలీస్ శాఖ పూర్తి సమాచారం, ప్రజలకు జిల్లా పోలీస్ సేవలు మరింత చేరువ అవుతాయని, ప్రజలు ఈ వెబ్సైట్ ద్వారా సులువుగా తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఎచ్చెర్ల శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల బి.టెక్ విద్యార్థి, కంచిలి మండలం కేసరపడ గ్రామానికి చెందిన కొరికాన నవీన్ ఈ వెబ్సైట్ ను రూపకల్పన చేశారు. అతనికి శ్రీకాకుళం ఎన్.ఐ.సీ సెంటర్ డిప్యూటి డైరక్టర్ కిరణ్, పోలీస్ ఐటీ కోర్ సిఐ శ్రీనివాస్, ఏఎస్ఐ రమేష్ సహాయ సహకారాలు అందించారు. ఈ సందర్భంగా వారిని ఎస్పీ అభినందించారు. ఈ పోలీస్ వెబ్సైట్ ద్వారా ప్రజలు జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రాథమిక సమాచారం, వివరాలు పోలీస్ స్టేషన్‌లు పోలీస్ అధికారుల పేర్లు, ఫోన్ నెంబర్లు, అత్యవసర సమయంలో ఉపయోగపడే ఫోన్ నెంబర్లు, ఇతర పోలీస్ సేవలు, పోలీసు స్టేషను భౌగోళిక మ్యాప్, తెలుసుకోవడానికి వీలు పడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కేవీ రమణ, డీసీఆర్‌బీ సీఐ శ్రీని వాసరావు, ఐటీ కోర్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ కోటేశ్వర రావు, ఏఎస్ఐ రమేష్ ఇతర సిబ్బంది ఉన్నారు.



## పూండిలో దొంగలు పడ్డారు!

**వజ్రపుకొత్తూరు, జనవరి 24 (వార్త):** పూండిలో దొంగలు పడ్డారు. ఇటీవల శివాలయం, అయ్యప్పస్వామి ఆలయాల్లో చోరీలు జరిగిన విషయం తెలిసిందే. గురువారం అర్ధరాత్రి దొంగలు పూండిలోని బంగారు షాపు తాళాలు, షట్టర్లను కట్టర్లతో పగలగొట్టి లోపలికి ప్రవేశించి చేతికందినవి దోచేశారు. అలాగే కొంచాడ గోవిందరావుకు చెందిన బంగారు దుకాణంలోకి చొరబడడానికి ప్రయత్నించి విఫలమయ్యారు. బాధితుల ఫిర్యాదుల మేరకు కాశీబుగ్గ డీఎస్పీ వెంకట అప్పారావు, సీఐ ఎం.తిరుపతిరావు, చంద్రమౌళి, ఎస్ఐ నిహార్ ఆ దుకాణాలను పరిశీలించి వేలిముద్రలు సేకరించారు. అక్కడున్న సీసీ కెమెరాలను పరిశీలించారు. 9.8కిలోల వెండి, 9తులాల బంగారం చోరీ జరిగినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. పూండిలో వరుస చోరీలు జరుగుతుండడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు.



## మావోయిస్టు నేత చలపతికి అశృనివాళి

* ఉద్యమాల గడ్డ బొడ్డపాడులో అంత్యక్రియలు * తరలివచ్చిన ప్రజా సంఘాలు * విప్లవ గీతాలో జోహార్లు * సమాజంలో అసమానతలు ఉన్నంత వరకూ విప్లవ ఉద్యమాలు * హత్యలతో నక్సలిజాన్ని ఆపలేరు * చలపతి సంతాపసభలో పలు సంఘాల నేతలు

**పలాస, జనవరి 24 (వార్త):** ఉద్యమాల గడ్డ బొడ్డపాడులో మావోయిస్టు అగ్రనేత చలపతికి పలు సంఘాల నేతలు, ప్రజలు అశృనివాళి అర్పించారు. ఇటీవల ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు, అగ్రనేత చలపతి మృతదేహాన్ని శుక్రవారం బొడ్డపాడుకు తీసుకువచ్చారు. అమరవీరుల స్మారక మందిరం వద్ద చలపతి పార్థీవ దేహాన్ని ప్రజల సందర్శనార్థం ఉంచారు. చలపతి భౌతిక కాయానికి విప్లవ, అమరుల బంధు మిత్రుల, ప్రజా, పౌర హక్కుల సంఘాల నేతలు నివాళులు అర్పించారు. విప్లవ గీతాలు అలపించి విప్లవ జోహార్లు అర్పించారు. అమరవీరుడు చలపతిని చూసేందుకు వజ్రపుత్తూరు, పలాస, మందస మండలాల నుంచి వందల సంఖ్యలో చేరుకున్నారు. బొడ్డపాడు స్మశాన వాటిక వరకూ చలపతి పార్థివదేహాన్ని ఊరేగింపుగా తీసుకువచ్చి అరుణ పతాకం ఉంచి అంత్యక్రియలు చేశారు. అంతకుముందు మావోయిస్టు అగ్రనేత చలపతి సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అమర వీరుల బంధుమిత్రుల సంఘం అధ్యక్షురాలు అంజమ్మ, రాష్ట్ర పౌర హక్కుల సంఘం కార్యదర్శి చిలక చంద్రశేఖరరావు, పీడీఎం రాష్ట్ర నాయకులు వై.కోటేశ్వరరావు మాట్లాడుతూ సమాజంలో అసమానతలు ఉన్నంతవరకు విప్లవ ఉద్యమాలు జరుగుతునే ఉంటాయన్నారు. విప్లవకారులను హత్యలు చేసినంత మాత్రాన ఉద్యమాలు ఆగవన్నారు. ఈ కార్యక్రమంలో టెక్కలి డివిజన్ రైతాంగ కమిటీ మాజీ అధ్యక్షుడు దాసరి శ్రీరాములు, అమరవీరుల బంధుమిత్రుల కమిటీ జిల్లా నాయకుడు జోగి కోదండ, బొడ్డపాడు మాజీ సర్పంచ్ తామాడ త్రిలోచనారావు, పీకేఎస్ నుంచి మద్దిల ధర్మారం, న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకుడు వంకల మాధవరావు, లీబరేషన్ పార్టీ నాయకుడు మద్దిల రామారావు, ప్రజా కళామండల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొర్రాయి నీలకంఠం, మహిళా సంఘం నాయకురాలు పోతనపల్లి అరుణ, న్యూ డెమోక్రసీ జిల్లా మహిళా సంఘం నాయకురాలు పోతనపల్లి కుసుమ, తదితరులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## రథసప్తమి ఉత్సవాల్లో స్వచ్ఛందంగా సేవలందించాలి



**శ్రీకాకుళం, జనవరి 24(వార్త):** రథసప్తమి ఉత్సవాలను విజయవంతం చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు స్వచ్ఛందంగా బాధ్యతలు తీసుకోవాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ కోరారు. శుక్రవారం వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ స్వచ్ఛంద సేవకులు సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు కృషి చేయాలని అన్నారు. పలువురు స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## ఇచ్ఛాపురం మున్సిపల్ బడ్జెట్ ఆమోదం



**ఇచ్ఛాపురం, జనవరి 24(వార్త):** మున్సిపాలిటీ సవరణ, అంచనా బడ్జెట్‌లను కౌన్సిల్ ఆమోదించి. ఆదాయం పెంచేలా అధికారులు, చైర్మన్ బడ్జెట్ లో మార్పులు చేయాలని మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ లాభాల స్వర్ణమణి, కౌన్సిలర్ జగన్ తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అధ్యక్షతన శుక్రవారం కౌన్సిల్ బడ్జెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 2023-24 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ 14, 71,47,462 కాగా 2025-26 సంవత్సరానికి సంబంధించి అంచనాల బడ్జెట్ 18,69,71,462 గా చూపించారు. ఈ విషయంపై సభలో చర్చించగా వైస్ చైర్మన్ లాభాలు స్వర్ణమని మాట్లాడుతూ 2024-25 లో మున్సిపాలిటీకి పన్నుల రూపంలో వచ్చే ఆదాయం ప్రస్తుత ఏడాది కన్నా ప్రస్తుతం తయారు చేసే అంచనా బడ్జెట్ ఎందుకు తగ్గింది అని ప్రశ్నించారు. పట్టణంలో నిర్మాణాలు రోజురోజుకు పెరుగుతున్నాయని తద్వారా వచ్చే ఆదాయం పెరగాలి తప్ప ఎలా తగ్గుతుందన్నారు. ఈ ఒక్క విషయంలో 24 లక్షలు రూపాయలు నుండి 16 లక్షలకు తగ్గిందని దీనిపై మరోసారి పరిశీలన జరపాలని సూచించారు. కౌన్సిలర్ జగన్ మాట్లాడుతూ పట్టణానికి ఆదాయం పెరిగి అన్న నిధులు పెరిగేలా చర్యలు తీసుకోవాలని చించారు . ఎటు చూసినా ప్రకటనల బోర్డులు దర్శనమిస్తున్నాయని వాటి ద్వారా ఆదాయం పెంచేలా చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్లు జగన్ స్వర్ణమణి లు కమిషనర్ ఎన్ రమేష్ కు సూచించారు. స్వల్ప చేర్పులు మార్పులు జరిపి బడ్జెట్ ను కౌన్సిలర్లు ఆమోదం తెలిపారు. అనంతరం జరిగిన అత్యవసర సమావేశంలో మున్సిపల్ సాధారణ నిధులు 2లక్షల 22 వేల రూపాయలతో ట్రాక్టర్ డ్రైవర్ల నియామకం కోసం కౌన్సిల్ ఆమోదం తెలిపింది. మున్సిపాలిటీలో వేసవిలో రెండు చలివేంద్రాలు ఏర్పాటుకు లక్ష రూపాయలు వెచ్చించేందుకు కౌన్సిల్ ఆమోదం కోరగా ఈ విషయంపై కౌన్సిలర్ ప్రేమ్ కుమార్ చలివేంద్రాలు లో నీరు ఎవరు తాగడం లేదని ఈ నిధులకు మరో రెండు లక్షలు జమ చేసి మూడు లక్షలతో మున్సిపాలిటీలో మరల మొత్తుకు గురైన బోర్లను రిపేరు చేయించాలని కోరారు. చలిదేవేంద్రాలు ఏర్పాటు వాయిదా వేస్తున్నట్టు కౌన్సిల్ తీర్మానించింది. బహుదా నదిలో ఊట బావుల వద్ద మీరు నిల్వ ఉండేందుకు గట్టు వేసేందుకు రెండు లక్షల రూపాయలు ఎందుకు కౌన్సిల్ ఆమోదం కోరారు. ఈ విషయంపై కౌన్సిలర్ లీలారాణి మాట్లాడుతూ ప్రతి ఏడాది రెండు లక్షలు పెట్టి గట్టు కట్టడం వరదలకు కొట్టుకుపోవడం జరుగుతుందని శాశ్విత గట్టు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. శాశ్వత గట్టు నిర్మాణానికి ఇరిగేషన్ ఉన్నత అధికారులు అనుమతి కావలసి ఉండగా ఈ విషయంపై ఎమ్మెల్యే అశోక్ దృష్టికి తీసుకుని వెళ్లాలని కోరారు.

## మిస్సింగ్ కేసుల దర్యాప్తులో పురోగతి సాధించాలి

**-ఎస్పీ మహేశ్వర రెడ్డి**



**శ్రీకాకుళం, జనవరి 24(వార్త):** చాల కాలంగా అపరిష్కృతంగా ఉన్న అదృశ్య (మిస్సింగ్) కేసులపై ప్రత్యేక దృష్టి సారించి దర్యాప్తులో పురోగతి సాధించాలని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వరరెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నుంచి జూమ్ కాన్ఫరెన్స్ (వర్చువల్) ద్వారా జిల్లా వ్యాప్తంగా ఉన్న డిఎస్పీ, సీఐ, ఎస్సై లతో మిస్సింగ్,క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్, రోడ్డు ప్రమాదాల కేసులు దర్యాప్తు, విచారణ,కేసు ఫైల్ ప్రస్తుత స్థితి, కేసులో సాదించిని పురోగతి తదితర అంశాలపై అదనపు ఎస్పి కెవి రమణ తో కలసి సమీక్షించారు. ఈ క్రమంలో ముందుగా పెండింగ్ మిస్సింగ్ కేసుల వివరాలను స్టేషను వారీగా క్షుణ్ణంగా పరిశీలించి కేసుల దర్యాప్తులో సాధించిన పురోగతి,సాంకేతిక ఆధారాలు,చేపట్టిన చర్యల పై ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ తప్పిపోయిన వ్యక్తులను గుర్తించేందుకు అన్నీ విధాల పూర్తి స్తాయి ప్రయత్నం చేయాలన్నారు. ఫిర్యాదులో పేర్కొన్న వ్యక్తులు ఇటీవల సాంకేతిక పరిజ్ఞానం, వ్యక్తిగత వివరాలు పరిశీలించి ఎక్కడున్నారనే విషయాన్ని గుర్తించి ఆ చోటుకు పోలీసు బృందాలు పంపించి కేసులను చేధించాలని సూచించారు. సాంకేతిక ఆధారాల ద్వారా కూడా వ్యక్తులు సమాచారం తెలుసుకొని కేసులు పరిష్కరించాలన్నారు. తప్పిపోయిన మైనర్ గర్ల్, ఉమెన్ మిస్సింగ్ కేసులను ప్రాధాన్యత ఇస్తూ అన్ని కోణాలలో దర్యాప్తు చేసి సదురు కేసులను వీలైనంత మేరకు ఛేదించి తల్లిదండ్రులకు బాధిత మహిళలను అప్పగించాలని జిల్లా ఎస్పీ సూచించారు. క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ కేసులు. క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ కేసులో నిర్ణీత గడ్నులోగా 60 రోజులు లోపాల కేసుల అభియోగ పత్రాలు పూర్తి స్థాయిలో దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో దాఖలు చేయాలన్నారు. సదురు కేసులు దర్యాప్తు పెండింగ్ నకు గల కారణాలు పై ఆరా తీసి నిశితమైన ఆధారాలుతో కేసులు దర్యాప్తు పూర్తి చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న రోడ్డు ప్రమాదాల కేసులను వేగవంతంగా పరిష్కరించాలని సూచించారు. ఈ వర్చువల్ సమీక్షా సమావేశంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## సీబీఎస్ఈ పరీక్షల విధానంపై అవగాహన




**ఇచ్ఛాపురం, జనవరి 24(వార్త):** స్థానిక జ్ఞాన భారతి పాఠశాలలో 12వ తరగతి విద్యార్థులకు, తల్లిదండ్రులకు రేపటి నుంచి జరగబోవు ప్రాక్టికల్ పరీక్షలపై, 12వ తరగతి విద్యార్థులకు కల్పించే ప్లేస్మెంట్ అవకాశాలపై జ్ఞాన భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కార్యదర్శి సీఈవో, జోహార్ ఖాన్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపటి నుండి సీబీఎస్ఈ బోర్డు ప్రాక్టికల్స్ ప్రారంభమవుతున్నాయని, విద్యార్థులు సన్నద్ధంగా ఉండాలని సూచించారు. 12వ తరగతి పాసైన విద్యార్థులకు ప్లేస్మెంట్ అవకాశాలు కల్పించేందుకు హిందుస్థాన్ కంప్యూటర్స్ లిమిటెడ్ తో పరస్పర అవగాహన ఒప్పందం కూడా కుదుర్చుకున్నామని అన్నారు. 12వ తరగతి పరీక్షలు పూర్తి అయిన తర్వాత హిందుస్థాన్ కంప్యూటర్స్ లిమిటెడ్ ప్రతినిధులు ఆన్లైన్ విధానంలో పరీక్షలు నిర్వహిస్తారని, ఆ పరీక్షల్లో ఎంపికైన వారికి ప్లేస్మెంట్, స్కాలర్షిప్ అవకాశం కల్పించి దేశంలోని ఐ ఐ టి వంటి ఉత్తమ విద్యాసంస్థలలో విద్యను పొందే అవకాశాన్ని కల్పిస్తారని వివరించారు. 12వ తరగతి పరీక్షలు పూర్తయిన తర్వాత హెచ్ సి ఎల్ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి ప్రత్యేకంగా నెలరోజులపాటు ఉచిత శిక్షణ కూడా ఇస్తున్నామని చెప్పారు. విద్యార్థులు ఈ అద్భుతమైన అవకాశం ఉపయోగించుకోవాలని కోరారు. విశాఖ వంటి ప్రాంతాల్లో ఇంటర్మీడియట్ చదివించేందుకు, వివిధ కోచింగ్ సెంటర్లలో శిక్షణ తీసుకునేందుకు లక్షల రూపాయలు ఖర్చు చేసి పొందలేని అవకాశాలు జ్ఞాన భారతిలో 12వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు మాత్రమే ఉందని పేర్కొన్నారు. 12వ తరగతి బోర్డు పరీక్షల్లో 70% మార్కులు సాధించిన విద్యార్థులు హిందుస్థాన్ కంప్యూటర్స్ లిమిటెడ్ లో ఉద్యోగాలను పొందవచ్చునని తెలిపారు. 95% మార్కులను లక్ష్యంగా పెట్టుకొని విద్యార్థులు పరీక్షలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ విద్యా సంవత్సరంలో 90 శాతానికి పైగా హాజరు కలిగి ఉన్న ఇద్దరు విద్యార్థులకు జోహార్ ఖాన్ జ్ఞాపికలు అందించి అభినందించారు.

కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఐబీ పండా, హెడ్ మిస్ట్రెస్ రషీదా సుల్తానా, మేనేజర్ ప్రమోద్ కుమార్, ట్రాన్స్ పోర్ట్ మేనేజర్ అలిన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ సమాఖ్య సభ్యులకు శిక్షణ



**ఆమదాలవలస, జనవరి 24(వార్త):** మండల మహిళా సమాఖ్య (వెలుగు) కార్యాలయం లో మండల సమాఖ్య కమిటీ సభ్యులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. మండల సమైక్య కార్యక్రమాలు అమలులో భాగంగా కమిటీలు నిర్వహించవలసిన బాధ్యతలు విధులు పర్యవేక్షణ విషయాల పైన కూలంకుషంగా మండల సమాఖ్య పాలకవర్గ సభ్యులకు వివరించడం జరిగింది. కమిటీలు బాధ్యతాయుతంగా మండల సమైక్య ద్వారా చేపడుతున్న ఆర్థిక కార్యక్రమాలను జీవనోపాదులు కల్పనలో చేపట్టే ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలను సంఘ సభ్యురాలు స్థాయికి తీసుకువెళ్లడంలోనూ అన్ని ప్రభుత్వ పథకాలను సంఘ సభ్యులకు అందే విధంగా చూడటంలోనూ కీలకపాత్ర వహించాలని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమానికి మండల సమైక్య ఈసీ మెంబర్లు హాజరు కావడం జరిగింది. జిల్లా నుండి డి.పి.ఎమ్ ఐ.బి మోహన్ రావు గారు, ఏ.పి.ఎమ్ జి .నారాయణరావు,ఎల్ . సి నాగరాజు ,సీసీలు మరియు మండల సమాఖ్య కార్యవర్గ సభ్యులు అధ్యక్షులు ధనలక్ష్మి ఉపాధ్యక్షురాలు రేణుక కోశాధికారి సూర్యకుమారి కార్యదర్శి రోజా హాజరు కావడం జరిగింది. డి.పి.ఎమ్ ఐ.బి మోహన్ రావు గారు మాట్లాడుతూ ఈ శిక్షణా ద్వారా కమిటీలు అన్ని విషయాలను తెలుసుకుంటూ కార్యక్రమాలు సజావుగా నడిపించాలని ఆర్థిక అభివృద్ధిలో సంఘ సభ్యులు వేగవంతంగా పురోగతి సాధించుటకు కమిటీలు బలంగా పనిచేయాలని తెలియజేశారు.



## అన్న క్యాంటీన్ ఆకస్మిక తనిఖీ

**ఇచ్ఛాపురం, జనవరి 24(వార్త):** ఇచ్ఛాపురం అన్న క్యాంటీన్‌ను మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆహార నాణ్యత, పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. ఆహార నాణ్యత గా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, ప్రజల ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని నిర్వాహకులకు ఆదేశించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్ర కుమార్ పాల్గొన్నారు.

## డిగ్రీ ఐదో సెమిస్టర్ ఫలితాలు విడుదల



**శ్రీకాకుళం, జనవరి 24(వార్త):** శ్రీకాకుళంప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) డిగ్రీ ఐదో సెమిస్టర్ ఫలితాలను డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ సైన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఉదయభాస్కర్ శుక్రవారం విడుదల చేశారు. బీఏ 97.10% బీకాం జనరల్ 100%, బీకాం ఒకేషనల్ నందు 100%, బీఎస్సీ 77.11%ఫలితాలు వచ్చాయని ప్రిన్సిపాల్ డా.కె.సూర్య చంద్రరావు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ టి.ఆదిలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి.శంకరనారాయణ, అకడమిక్ కోఆర్డినేటర్ సి.హెచ్ కృష్ణారావు, ఐక్యుఏసీ కోఆర్డినేటర్ ఎస్.పద్మావతి, డిప్యూటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ పి.ఎస్.కనకదుర్గ, వై.ప్రశాంతి, డేటా ఎంట్రీ ఆపరేటర్స్ సి.హెచ్.కాత్యాయని, కే.సంతోష్, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు




**శ్రీకాకుళం, జనవరి 24(వార్త):** రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా శుక్రవారం జిల్లా నెహ్రూ యువజన కేంద్రంలో ఉప రవాణా కమీషరు ఎ. విజయ సారధి, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి టి.వి.బాలమురళీ, నెహ్రూ యువజన కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ కెవి ఉజ్వల్ సంయుక్తంగా స్కూలు బస్సు డ్రైవర్లుకు, హేల్పెర్లకు, ఆటోరిక్షా, క్యాబ్ డ్రైవర్స్‌కు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. శశిధర్ ఆసుపత్రి, త్రివేణి ఆసుపత్రి సిబ్బంది, డాక్టర్ అనూష వాహన చోదకులకు కంటి పరీక్షలతో పాటు రక్తపోటు, షుగర్, ఇ.సి.జి. పరీక్షలు నిర్వహించారు. 235మంది వాహనచోదకులు ఈ వైద్యపరీక్షలలో పాల్గొన్నారు. రహదారి భద్రత నియమాలు, సురక్షిత ప్రయాణానికి జాగ్రత్తలు మోటారు వాహన తనిఖీ అధికారులు పి.వి.గంగాధర్‌రావు, ఆర్.అనిల్, కె.శిరీష వివరించారు.

## వృద్ధ దంపతులకు వితరణ

**ఇచ్ఛాపురం, జనవరి 24(వార్త):** రత్తకన్న కాలనీలో నివాసం ఉంటున్న ప్రదీప్ కుమార్ త్రిపాఠి పక్షవాతం, బ్రెయిన్ స్ట్రోక్‌తో బాధపడుతున్నారు. భార్య ప్రతిభ కిరణ్ త్రిపాఠి దివ్యాంగు రాలు. దీంతో వైద్యానికి ఆర్థిక సమస్యలు చుట్టుముట్టాయి. వీళ్లు వైద్యానికి దాతల్ని ఆశ్రయిస్తున్నారు. విషయం తెలుసుకున్న యువ భారత సేవా ఫౌండేషన్ తరపున బియ్యంతో పాటు ఒక నెలకి సరిపడే నిత్యా వసర సామగ్రి నగదు అందజేశారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## జాతీయ బాల్ బ్యాడ్మింటన్‌లో జిల్లా యువత ప్రతిభ

**శ్రీకాకుళం, జనవరి 24(వార్త):** జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో జిల్లా యువత ప్రతిభ కనబరిచారు. ఎచ్చర్ల కు చెందిన ఎం గాయత్రి సత్తా చాటారు. ద్వితీయ స్థానం పొంది సిల్వర్ మెడల్ కైవసం చేసుకున్నారు. ఈమె శ్రీకాకుళం నగరంలో చైతన్య కో–ఆపరేటివ్ కాలేజీలో ద్వితీయ సంవత్సరం హెచ్చీసీ చదువుతున్నారు. శుక్రవారం వీరి ప్రతిభను గుర్తించి శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులకు అభినందనలు తెలియజేసి మరెన్నో, విజయాలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో చైతన్య కోఆపరేటివ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.శ్రీనివాసరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితం

**శ్రీకాకుళం, జనవరి 24(వార్త):** రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శ్రీకాకుళం ఏపీఎస్ఆర్టీసీ కాంప్లెక్సులో జిల్లా ప్రజా రవాణా అధికారి విజయకుమార్, డిపో మేనేజర్లు అమరసింహుడు, కె.ఆర్.ఎస్. శర్మ శుక్రవారం "డ్రైవర్స్ డే" సందర్భంగా గులాబీలు, చాక్లెట్లు పంచి "డ్రైవర్ దేవుళ్లకు శుభాకాంక్షలు" తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న ప్రతీ డ్రైవర్ సోదరుడు ఎదురుగా వచ్చే వాహనాలను, రహదారి సంకేతాలను గమనిస్తూ ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ప్రయాణికులను సురక్షితంగా గమ్యాలకు చేర్చాలన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్కు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్లు వెదుళ్ల రమేష్, గంగరాజు, ఎల్.ఎస్.నాయుడు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్, దక్షిణామూర్తి, అసిస్టెంట్ మేనేజర్ (పర్సనల్), సుమన్, సెక్యూరిటీ సిబ్బంది, సూపర్వైజర్లు, యూనియన్ ప్రతినిధులు డ్రైవర్లు, కండక్టర్లు పాల్గొన్నారు.

## స్వచ్ఛ, సేఫ్ పలాస దిశగా చర్యలు తీసుకోవాలి



పలాస, జనవరి 24, (వార్త): స్వచ్ఛ, సేఫ్ పలాస దిశగా చర్యలు తీసుకోవాలిని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి అంపోలు హరీష్ కుమార్, జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు గిరీష్ విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని పారిశుద్ధ్యం, భద్రత, తాగునీరు సమస్యల మీద పలాస–కాశీబుగ్గ మున్సిపల్ కమీషనర్ నడిపేనా రామారావు ని జనసేన నాయకులు కలిసి పట్టణంలో చాలా వార్డులలో పారిశుద్ధ్యం, తాగునీటి ఎద్దడి, వ్యక్తిగత భద్రత పరమైన మౌలిక సదుపాయాల కల్పన మీద కమీషనర్ కి వినతిపత్రం అందజేశారు . ముఖ్యంగా 5, 10, 15 వార్డులో పారిశుద్ధ్యం సమస్య, రానున్న వేసవిలో నీటి సమస్యతో పాటు ప్రస్తుత రోజుల్లో పట్టణ జనాభాకు తగినట్టు భద్రతపరంగా జంటపట్టణాల పరిధిలో సిసి కేమెరాల ఏర్పాటు అవసరం ఉందని కోరారు. పట్టణ పరిధిలో దోమల బెడద ఎక్కువుందని దాని కోసం వారంలో రెండు మార్లు పాగింగ్ చేసి నివారణ చర్యల చేపట్టలని కోరారు. ముఖ్యంగా ఫిబ్రవరి నెలలో కాలువల్లో స్ప్రే చేయడం ద్వారా నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శంకు శ్రీకాంత్, పట్టి ఉదయ్,నాగరాజు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## 27న ఉల్లాస్ వలంటీర్స్‌కు ప్రత్యేక శిక్షణ

**మందస, జనవరి 24(వార్త):** మందస మండల పరిషత్ కార్యాలయంలోఈ నెల 27న ఉల్లాస్ వాలంటీర్స్ కు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీఓ పి.సూర్యానారాయణ చెప్పారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉదయం 10గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో ఉల్లాస్ వాలంటీర్స్ రెండవ పర్యాయం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఇస్తున్నామని, ఉల్లాస్ వాలంటీర్లు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు.

## రథసప్తమి ఉత్సవాల్లో బాధ్యతలు తీసుకోండి

**-పట్టణ వర్తకులకు పిలుపునిచ్చిన ఎమ్మెల్యే గొండు శంకర్**

**శ్రీకాకుళం, జనవరి 24(వార్త):** రథసప్తమి ఉత్సవాలను విజయవంతం చేసేందుకు పట్టణ వర్తకులు స్వచ్ఛందంగా బాధ్యతలు తీసుకోవాలని ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణ వర్తకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ వర్తకులంతా సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు కృషి చేయాలని అన్నారు. పలువురు పట్టణ వర్తకులు, వ్యాపార వాణిజ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## కొత్తమ్మతల్లి హుండీ ఆదాయం రూ.3.61 లక్షలు

**కోటబొమ్మాళి, జనవరి 24(వార్త):** కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో గల ధర్మహుండీలు 55 రోజులకుగాను లెక్కించగా రూ. 3,61,145లు ఆదాయం వచ్చిందని కొత్తమ్మతల్లి ఆలయ కార్యనిర్వాహాధికారి వాకచర్ల రాధాకిష్ణ శుక్రవారం తెలిపారు. శ్రీకాకుళం దేవాదాయశాఖ సీనియర్ అసిస్టెంట్ జి.వి.బి.ఎస్. రవికుమార్ ఆద్వర్యంలో ఈ హుండీల లెక్కింపు నిర్వహించామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయ సిబ్బంది, యూనియన్ బ్యాంక్ సిబ్బంది, స్థానిక పోలీసులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# గ్రామ సంఘాలన్నీ ఏ గ్రేడ్‌లోనే ఉండాలి

**-వెలుగు ఏపీఎం పైడి కూర్మారావు**



**మందస, జనవరి 24(వార్త):** మందస మండల పరిధిలో గల 57గ్రామ సంఘాలు ఏ గ్రేడ్ లోనే ఉండేటట్లు సిబ్బంది అందరూ కలసికట్టుగా పనిచేయాలని వెలుగు ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు సిబ్బందికి సూచించారు. మండల మహిళా సమాఖ్యలో సవర కాంతమ్మ, బాలక విజయశ్రీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సిబ్బంది శిక్షణ, సమీక్షా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మహిళల సామాజిక ఆర్థిక అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను అన్నింటిని ప్రతి గ్రామ సంఘంలో కూడా అందరికీ సమావేశపరిచి అర్థమైనట్లు వివరించాలని సిబ్బందిని ఆదేశించారు. పంచ సూత్రాలను పాటిస్తున్న అన్ని సంఘాలలో కూడా సేవింగ్స్ ఖాతాలలో నిరుపయోగంగా పడి ఉన్న నిధులను సక్రమముగా వినియోగించుకుంటూ, సభ్యురాలు అవసరం మేరకు అంతర్గత అప్పులను విరివిగా ప్రోత్సహించాలన్నారు. అన్ని గ్రామ సంఘాలలో కూడా సభ్యత్వం కలిగిన ప్రతి సంఘం కూడా నెలవారి పొదుపులు చేయాలని, అన్ని గ్రామ సంఘాలు కూడా మండల సమాఖ్యలో నెలవారి 500 రూపాయలు చొప్పున పొదుపు చేస్తూ రసీదు పొందాలన్నారు. మహిళల సామాజిక, ఆరోగ్య, అభివృద్ధి కోసం జండర్ పొదుపులు చేస్తూ, సమాజంలో మహిళలపై చిన్న చూపు లేకుండా గౌరవమైన స్థానంలో ఉండడానికి మహిళలంతా ఐకమత్యంతో కృషి చేయాలి అన్నారు. శ్రీనిధి ,ఉన్నతి పథకాల ద్వారా అర్హులు పొందుతున్న రుణాలను ఆదయాభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించుకుంటూ, శత శాతం రీపేమెంట్ ఉండేటట్లు సిబ్బంది కమ్యూనిటీతో కలసి పని చేస్తే, మందసా మండలంలో అన్ని గ్రామ సంఘాలు కూడా ఏ గ్రేడ్ లోనే ఉంటాయని వివరించారు. కార్యక్రమంలో లీగల్ కోఆర్డినేటర్ వీరం నాయుడుతో పాటు క్లస్టర్ కోఆర్డినేటర్లు కిషోర్, స్వామి నాయుడు, ముఖలింగం తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దు




**మందస, జనవరి 24(వార్త):** మత్తు పదార్థాల జోలికి వెళ్లవద్దని మందస ఎస్ఐ కె.కృష్ణప్రసాద్ కోరారు. బాలిగాం గ్రామంలోని ఆదిత్య కళాశాలలో యాంటీ డ్రగ్ క్యాంపెయిన్ మందస పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కృష్ణ ప్రసాద్ విద్యార్థులతో మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు, గంజాయి, నాటుసారా వంటి మత్తు పదార్థాలు ఎవరు కూడా తీసుకోకూడదని, ఎవరైనా వాటిని సేవించిన, అక్రమంగా తరలించిన పోలీస్ శాఖ వారికి సహకరించాలన్నారు. గ్రామాల్లో విద్యార్థులు వాలంటీర్లుగా వెళ్లి రచ్చబండల దగ్గర సమావేశాల నిర్వహించి సమాజంలో మార్పు తీసుకురావాలని, మాదక ద్రవ్యాలు సేవించడం వలన కలిగే దుష్ప్రభావాలు గురించి వివరించాలని తెలిపారు దాని పర్యవసారం వలన కలిగే నష్టాలను వివరించాలని డ్రగ్స్, గంజాయి మత్తు పదార్థాలు రవాణా చేసిన అనుమతి లేకుండా పండించిన చట్టరీత్యా నేరమవుతుందని, విద్యార్థులు సమాజం పట్ల బాధ్యతాయుతంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో జాతీయ సేవా పథకం పీవోలు సోమేశ్వరరావు, కృష్ణారావు, రవిశంకర్, కళాశాల ప్రిన్సిపల్ బొంగి ప్రవీణ్, మార్పు హరికృష్ణప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్దువలస, సోంపేట జూనియర్ కళాశాలలకు నూతన ప్రిన్సిపాళ్లు

**వంగర, జనవరి 24(వార్త):** మద్దువలస జిజె కాలేజీకి ఎట్టకేలకు పూర్తిస్థాయి ప్రిన్సిపాల్‌ను నియమించారు. శుక్రవారం కోట రవిశంకర్ నూతన ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈయన నెల్లిమర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫిజిక్స్ లెక్చరర్‌గా పనిచేశారు. ప్రమోషన్‌పై అక్కడ నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు.

**సోంపేట, జనవరి 24(వార్త):** సోంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌గా అంబటి మోహన రావును నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకు అదనపు బాధ్యతలు వహిస్తున్న మోహన్‌రావుకు ప్రిన్సిపాల్‌గా పదోన్నతి రావడంపై అధ్యాపకులు విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.

ఆయనకు వేదం ఫౌండేషన్, తీరప్రాంత మత్స్యకార ఐక్యవేదిక, మత్స్యకార సామాజిక సాంస్కృతిక సంఘాల ప్రతినిధులు డొంక జోగారావు, బత్తుల కామేశ్వరరావు, సూరాడ చంద్రమోహన్, బడె తమ్మారావు, గండుపల్లి డిల్లేశ్వరావు (ఉపాధ్యాయులు), పొట్టి శివకుమార్, వైజాగ్ ఎర్రముక్కాం సంఘం అధ్యక్షులు పొట్టి లింగరాజు, బాహడపల్లి హెచ్ఎం అంబటి కృష్ణమూర్తి, ఎర్రముక్కాం గ్రామ, యువజన, మహిళా సంఘాలు అభినందనలు తెలిపారు.





మద్దువలస, సోంపేట జూనియర్ కళాశాలల నూతన ప్రిన్సిపాళ్లు రవిశంకర్, మోహనరావు

# పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి



**మందస, జనవరి 24(వార్త):** ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సహాయ సంచాలకుడు డాక్టర్ పోతనపల్లి చంద్రశేఖర్ కోరారు. మందస, హరిపురం పశువైద్యాధికారులు డాక్టర్ దువ్వాడ శ్రీకాంత్, డాక్టర్ కిల్లి ఉమాభారతిల ఆధ్వర్యం లో పిడిమందస, సాబకోట సచివాలయాలలో నిర్వహించిన ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను పలాస ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకుడు డాక్టర్ పోతనపల్లి చంద్రశేఖర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ ద్వారా జరుగుతున్న ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రెండు సచివాలయం పరిధిలో ఉన్న గ్రామాలలో వ్యాధినిరోధక టీకాలు వేయడం, దూడలకు అంతర పరాన్న జీవులు మందులు తాగించడంతో పాటు శిబిరానికి తీసుకువచ్చిన పశువులకు చికిత్స చేసి మందులు అందజేశారు. పాడి రైతులకు పశు పోషణ లో తీసుకోవాల్సిన మేలైన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, కృష్ణారావు, జగన్మోహన్ రావు, దుర్యోధన తదితర పాడిరైతులతో పాటు సిబ్బంది ధర్మేంద్ర, బాలకృష్ణ, శ్రీను, సంతోషి, హరికృష్ణ, కళ్యాణ్, నేతాజీ, లక్ష్మి, పార్వతి, రాజ్యలక్ష్మి, ఉమా, మురళి, ఇంతియాజ్, నిత్యానంద్, పురుషోత్తం, ఎంపీవీసీ సిబ్బంది డాక్టర్ దేవి, శ్రావణి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## రాజులగుమ్మడలో పేకాట శిబిరంపై దాడి

**వంగర, జనవరి 24(వార్త):** వంగర మండలంలోని రాజులగుమ్మడ గ్రామంలో పేకాట శిబిరంపై శుక్రవారం పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో రూ. రూ.9480లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ షేక్ శంకర్‌తెలిపారు. ముగ్గురు పేకాటరాయుళ్లు పట్టుబడ్డారన్నారు. వీరిని అరెస్టు చేసి, పోలీస్‌స్టేషన్‌కు తరలించామన్నారు.

## ఇచ్ఛాపురం టౌన్ ఎస్ఐగా ముకుందరావు



**ఇచ్ఛాపురం, జనవరి 24(వార్త):** ఇచ్ఛాపురం టౌన్ ఎస్ఐ గా ఎం.ముకుంద రావు భాద్యతలు స్వీకరించారు. ఆయన శ్రీకాకుళం వీఆర్ నుంచి బదిలీపై వచ్చి విధుల్లో చేరారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ చిన్నంనాయుడు విశాఖపట్నం జిల్లాకు బదిలీపై వెళ్లారు.

## ఆకట్టుకున్న విద్యార్థుల ఆకృతి



**సోంపేట, జనవరి 24(వార్త):** సోంపేట సంస్కార భారతి డిగ్రీ కాలేజ్ ఆవరణలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా డిగ్రీ చదువుతున్న 100 మంది విద్యార్థులు ఎలెక్షన్ కమీషన్ లోగో ఆకృతిలో కూర్చొని భారత ఎన్నికల సంఘం 75 వసంతాల వేడుకలు కన్నుల పండుగగా జరిపారు. థీమ్ ఓటింగ్ లాగ ఏమి లేదు, నేను ఖచ్చితంగా ఓటు వేస్తానని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపల్స్, అధ్యాపక మరియు అధ్యపాకేతర సిబ్బంది తో పాటు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.

# ఘనంగా బాలికల దినోత్సవం



**శ్రీకాకుళం, జనవరి 24(వార్త):** ఆడది అంటే అబల కాదు ఆదిపరాశక్తి, బాల్యం నుండే చట్టాలపై అవగాహన అవసరం, మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. శుక్రవారం జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల రక్షణ విభాగం ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళా కళాశాల వద్ద నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ సూర్య మహల్ కూడలి వద్ద ముగిసింది. ర్యాలీలో పాల్గొన్న బాలికలతో సూర్యమహల్ కూడలి వద్ద మానవహారం చేపట్టి, ప్రతిజ్ఞ చేయించారు. సందర్భంగా శాసనసభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ బాల్యవివాహాలు వ్యతిరేకించాలని, ధైర్యంతో ముందుకు రావాలన్నారు. మీకు ఎల్లవేళలా పోలీసు శాఖ మరియు జిల్లా బాలల రక్షణ విభాగం అండగా నిలుస్తుందన్నారు. బాలికలకు మరియు మహిళలకు ప్రభుత్వం ఎన్నో ప్రోత్సాహకాలు అమలు చేస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. భేటీ బచావో – భేటీ పడావో వంటి కార్యక్రమం ద్వారా బాలికల ప్రాముఖ్యత పట్ల ప్రజలలో అవగాహనా కల్పించడానికి మన ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుంది అని తెలియజేసారు. దేశంలో ఉన్న సహజ వనరులను వినియోగించుకోవాలని చెప్పారు. ఆడపిల్లలు బాగా చదువుకొని అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలకు ఉన్న చట్టాలను అవగాహన చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలను వినియోగించుకోవాలని, బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు, మహిళలు గూర్చి ప్రభుత్వం వివిధ రక్షణ చర్యలు చేపడుతుందన్నారు. స్త్రీ సంక్షేమ శాఖ అధికారిణి శాంతిశ్రీ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ బాలికా దినోత్సవం పై అవగాహన పెంపొందించుకోవాలని చెప్పారు. బాగా చదువుకొని అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా బాలల సంరక్షణ అధికారి కె వి రమణ, దిశా ఏఎస్ఐ రేణుక రాణి, డిప్యూటీ డిఇఓ కళాశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.



**వంగర, జనవరి 24(వార్త):** జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా వంగర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ రజని దుర్గ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో తొమ్మిదవ తరగతి చదువుతున్న పి రమాదేవి. పి షర్మిల. 8వ తరగతి చదువుతున్న ఎం నిఖిత. అలాగే డెబిట్ పోటీల్లో తొమ్మిదో తరగతి చదువుతున్న. ఎం భార్గవి .ఈ కావ్య. 8వ తరగతి చదువుతున్న బి నందిని ప్రియ ఈ పోటీలో గెలుపొందారు. గెలుపొందిన వారికి బహుమతులను స్కూల్ హెచ్ఎం ముద్దాడ రవణమ్మ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు అంగన్వాడీ కార్యకర్తలు సాకేటి కుమారి. పారిశర్ల వెంకటరత్నం. పి.శశికళ మరియువిద్యార్థులు పాల్గొన్నారు.

**ఇచ్ఛాపురం, జనవరి 24(వార్త):** మండలం ల లో అన్ని పంచాయితీ ల లో మరియు ఇచ్ఛాపురం మునిసిపాలీటీ పరిధి లో అన్ని వార్డ్ ల లో, కస్తూరి బా స్కూల్ లో జాతీయ బాలిక దినోత్సవ వేడుకలు నిర్వహించారు. డొంకురు స్కూల్ లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బెందాలం అశోక్ హాజరయ్యారు. సమావేశం ల లో పిఓ నాగరాణి సూపర్‌వైజర్‌సుజాత, నీలవేణి, పుష్పలత, ప్రజాపతినిధులు, (స్కూల్ టీచర్స్ )అంగన్వాడీ కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు. అలాగే కొలిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ ఎం నరేంద్ర నాథ్ పట్నాయక్ ఆధ్వర్యంలో బాలికలు ఆకృతి లో కూర్చుని అవగాహన కల్పించారు.





పలాస, జనవరి 24, (వార్త): పలాస రైల్వే స్టేషన్ నందు మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారిని, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆదేశాల మేరకు చైల్డ్ హెల్ప్ డెస్క్ సూపర్వైజర్ బాల సరస్వతి ఆర్పిఎఫ్ సిబ్బంది ప్రధాన్, సంతోష్ కుమార్ వారితో కలిసి “జాతీయ బాలికల దినోత్సవం” సందర్భంగా ప్లాట్ ఫామ్ లో రైలు ప్రయాణకులకు బాలికల రక్షణ గురించి బాలలపై జరిగే లైంగిక దాడుల నిర్మూలన గురించి బాలికల అక్రమ రవాణా గురించి బాల్యవివాహాల నిర్మూలన గూర్చి కిడ్నాప్ గురించి, బాలల హక్కుల గురించి లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమనే చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాలికలు తెలియని వ్యక్తుల మాటలు విని మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు సంప్రదించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జి ఆర్ పి హెచ్ సి సోమేశ్వరరావు, ప్రధాన్, సంతోష్ కుమార్, రైల్వే ప్రయాణికులు పాల్గొన్నారు.

## ముస్లింల కాలనీకి మౌలిక వసతులు కల్పించండి



**పలాస, జనవరి 24 (వార్త):** ముస్లింల కాలనీకి మౌలిక వసతులు కల్పించాలని మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాసిం, జిల్లా పార్లమెంటరీ కమిటీ మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ షేక్ మహమ్మద్ పలాస మునిసిపల్ కమిషనర్ నడిపేన రామారావుకి తాసిల్దార్ కళ్యాణ్ చక్రవర్తికి శుక్రవారం వినతి పత్రములు అందజేశారు . పలాస కాశీబుగ్గ సూది కొండ కాలనీ ముస్లిం కాలనీ నివాసితులైన పలాస కాశీబుగ్గ తాసిల్దార్ కి స్మశాన వాటిక కోసం విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని సదరు ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ వజ్జ బాబురావుకి తెలియజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించారు. తాసిల్దార్ ఈ విషయాన్ని పూర్తిగా గ్రహించి మా కోరికల్ని తీరుస్తారని కోరడమైనది. ఈ కార్యక్రమంలో పలాస మున్సిపల్ మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాసీం, అమీర్, జిలాని, మీరాబాయి, ఘని, ఇబ్రహీం, మోహిద్దిన్, మస్తాన్, బాద్షా, అబ్దుల్లా, జానీ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నుల పంపిణీ

**మందస, జనవరి 24(వార్త):** మందస మండలంలోని సొండిపూడి పంచాయతీలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. పలాస శాసనసభ్యురాలు గౌతు శిరీష ఆదేశాలు మేరకు నోట్ పుస్తకాలు, పెన్నులు అందజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా సొండిపూడి స్కూల్లో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు భావన దుర్యోధన, సీనియర్ నాయకుడు జీకేనాయడు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. కోనారి రామారావు కుమారుడు పుట్టినరోజు కూడా ఆయన కూడా కొన్ని నోటు పుస్తకాలు విద్యార్థులకు ఇచ్చారు. కార్యక్రమంలో ఎ.నారాయణరావు, సీహెచ్ లక్ష్మి నారాయణ, ఎం.గణపతి, ఎం.భాస్కరరావు, బి.మురళి, ఎం.మోహన్, కె.రామారావు, టి.సూరినారాయణ, కె.సింహాద్రి, బి. లక్ష్మణరావు, ఔగాన ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**పలాస, జనవరి 24(వార్త):** పాడి రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మాజీ గ్రంథాలయ చైర్మన్,టిడిపి నేత పీకట్ల విటల్ అన్నారు. పలాస మండలం పెదంచల గ్రామంలోని పశు ఆరోగ్య శిబిరం శుక్రవారం నిర్వహించారు. పలాస ఏరియా పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ పి చంద్రశేఖర్‌రావు సందర్శించారు. ఈ సందర్భంగా విఠల్ మాట్లాడుతూ పాడి రైతుల సంక్షేమ కూటమి ప్రభుత్వం లక్ష్యమని, ఆ దిశగా పశువైద్యాధికారులను సనహిద్ధాం చేస్తున్నారని చెప్పారు. పాడి రైతులు ప్రభుత్వ పథకాలు సద్విని చేసుకోవాలని కోరారు. జనవరి 20 నుంచి 31వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. ప్రధానంగా సంతానోత్పత్తి పశువుల కేసులు, దూడలకు నులిపురుగుల నివారణ, పశువులు, గొర్రెలు, మేకలకు టీకాలు వేయడం, కోళ్లకు టీకాలు వేయడం వంటివి శిబిరంలో భాగంగా ఉంటాయి.రైతులకు మేత ఉత్పత్తి, లాభదాయకమైన పాడి పరిశ్రమ సాధనాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు శ్రీకాంత్, డాక్టర్ ఉమాభారతి, డాక్టర్ మధుబాబు, పారావెట్‌లు కె.కల్యాణ్, ఎన ధర్మేంద్ర, ఎహెచ్ఎ, జిఎం మోబుల్ వైద్యులు దేవి,భానుమతి నిర్వహించారు.

## మహేంద్రతనయ జీవావరణ స్థితిగతులు, చేపల జాతులపై జర్నల్ ఆవిష్కరణ



**మందస, జనవరి 24(వార్త):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యధిక తీర రేఖ కలిగిన శ్రీకాకుళం జిల్లాలో మత్స్య సంప దకు నిలయంగా ఉన్న అనేక నది జలాలు ఉన్నాయి. వీటిలో భాగంగా జిల్లాకు సం బంధించిన అధ్యాప కులు పరిశోధనలు నిర్వహించారు. పరి శోధనలో భాగంగా మహేంద్రతనయ నదిలోని జీవావరణ పరిస్థితులు, అందులో లభ్యమయ్యే వివిధ రకాల చేపల జాతులపై అధ్యయనం చేసిన టెక్కలి చెందిన బారువ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జంతు శాస్త్ర అధ్యాపకునిగా పనిచేస్తున్న కె.హేమసుందర రావు, మందస మండలం బాలిగాం గ్రామానికి చెందిన పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్ర అధ్యాపకునిగా పనిచేస్తున్న ఎం.హరికృష్ణ ప్రసాద్ లు తమ పీహెచ్డీ అధ్యయనంలో భాగంగా జర్నల్ ను ఆవిష్కరించారు. పరిశోధనలో భాగంగా ఒడిస్సా, ఆంధ్ర సరిహద్దు ప్రాంతాల్లో గల ఈ నది పుట్టుక, ప్రాంతాలవారీగా దానిలోని జీవ సంపద, వాతావరణ పరిస్థితులు అధ్యయనం చేశారు. స్థానిక మత్స్యకారులకు, రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని వారు తెలిపారు. తమ పరిశోధన విషయాలను ఈనెల 20వ తేదీన కలకత్తా కు చెందిన ఉత్తరప్రదేశ్ జర్నల్ ఆఫ్ జువాలజీ ముద్రణా సంస్థ ప్రతినిధులు ప్రచురించారని తెలిపారు. వీరికి గైడ్ గా విశాఖపట్నం డాక్టర్ వీఎస్ కృష్ణ, డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్స్ డాక్టర్ కె.రామారావు, డాక్టర్ వై.శాంతిప్రభ వ్యవహరిస్తున్నారు. మందస మండలంలోని బాలిగాం ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి.ప్రవీణ్, యాజమాన్యం, అధ్యాపకులు అభినందనలు తెలిపారు. అదేవిధంగా పలాస, బారువ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్స్ డాక్టర్ జె.వెంకటలక్ష్మి, డాక్టర్ డి.రామారావు, అధ్యాపకులు, అధ్యాపక సిబ్బంది వీరిని అభినందించారని

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546